తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శుక్రవారం-01- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 66 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# బీసీ రిజర్వేషన్ల సాధనకు కలిసి రండి

- ప్రజలే దేవుళ్లని నమ్మేది కాంగ్రెస్: మీనాక్షి
- బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ఆందోళన
- 65 వేల ఉద్యోగాల తర్వాత మరో 35 వేల భర్తీ ప్రకటన
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లని.. అందుకే వారి కోసం పాదయాత్ర చేస్తున్నామని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో కాంగ్రెస్ చేపట్టిన జనహిత పాదయాత్ర, రోడ్‌షోలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో కలిసి ఆమె గురువారం పాల్గొన్నారు. మండల పరిధిలోని రంగాపూర్ నుంచి పరిగి పట్టణం వరకు ఆరు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు.

2లో

# సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ


- సిగాచి పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్..
- మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు.

మిగతా 2లో








## ఆ పదిమంది తక్షణమే రాజీనామా చేయాలి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై రాజయ్య
- ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సభాపతి చర్యలు తీసుకోవాలని డిమాండ్
- చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టు వారిని అనర్హులుగా ప్రకటిస్తుందన్న రాజయ్య
- ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ప్రజలు గుణపాఠం చెబుతారన్న రాజయ్య

2లో

# మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

- ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు
- మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నిర్ణీత కాలవ్యవధిలో స్పీకర్లు నిర్ణయం తీసుకోకపోవడంతో గతంలోనూ కాలవ్యవధిని నిర్ణయిస్తూ ఆదేశాలిచ్చిన సుప్రీంకోర్టు తాజా తీర్పులో కొన్ని కీలక అంశాలను ప్రస్తావించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగంలో పార్లమెంట్ (శాసన వ్యవస్థ), సుప్రీంకోర్టు, పాలన వ్యవస్థ మూల స్తంభాలుగా ఉన్నాయి.

మిగతా 2లో

# గొర్రెల పంపిణీ కేసులో దూకుడు పెంచిన ఈడీ..

### సోదాల్లో వెలుగులోకి విస్తుపోయే నిజాలు!

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గొర్రెల పంపిణీ కేసులో ఈడీ విచారణ కొనసాగుతోంది. ఏసీబీ కేసు ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసి రంగంలోకి దిగింది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ 10 చోట్ల సోదాలు నిర్వహించింది ఈడీ. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, జూబ్లీహిల్స్, అత్తాపూర్‌తో పాటు పలు చోట్ల సోదాలు చేసింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ ఖాజా మొయినొద్దీన్, మాజీ ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు జరిపింది. లోలోన కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయాల్లో కూడా ఈడీ సోదాలు




జరిపింది. ఈక్రమంలో మాజీ ఓఎస్డీ కల్యాణ్‌ను అదుపులోకి తీసుకున్న ఈడీ.. కొన్ని గంటల పాటు విచారించారు. అంతకుముందు దిల్‌సుఖ్‌నగర్‌లోని కల్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు చేసింది. కల్యాణ్ ఇంట్లో భారీగా నోట్ల కట్టలు స్వాధీనం చేసుకుంది.

మిగతా 2లో

# ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో ముందడుగు

- 41.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి టెండర్లు ఖరారు
- ఫ్యూచర్ సిటీ మీదుగా 41.5 కిలోమీటర్ల మేర నిర్మాణం
- భూ సేకరణతో కలిపి రూ.4,621 కోట్ల ఖర్చు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 15 వేల ఎకరాల్లో నిర్మించదలచిన ఫ్యూచర్ సిటీ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు అడ్డంకులు తొలిగాయి. ఓఆర్ఆర్ సమీపం రావిర్యాల నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగంలోని ఆమనగల్లు వరకు మొత్తం 41.5 కిలోమీటర్ల నిర్మాణానికి టెండర్లు ఫైనల్ అయ్యాయి. దీనికి రతన్‌టాటా రోడ్డుగా పేరు పెట్టారు.

**రెండు దశల్లో నిర్మాణం:** రెండు దశల్లో ఈ రేడియల్ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ఒకటో దశలో రావిర్యాల (టాటా ఇంటర్‌ఛేంజ్) నుంచి మీర్‌ఖాన్‌పేట 19.20 కిలోమీటర్లు మేర రోడ్డు, రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగం పరిధిలోని

మిగతా 2లో

# సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక

- కీలక భేటీకి రంగం సిద్ధం
- ఈ నివేదికపై శుక్రవారం హైదరాబాద్‌లో కీలక సమావేశం
- వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. నిర్ణయం తీసుకునే అవకాశం
- కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. ఈ నేపథ్యంలో ఈ నివేదికపై శుక్రవారం హైదరాబాద్‌లో

మిగతా 2లో





# ఇది ఓ చారిత్రాత్మక తీర్పు

### ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేటీఆర్ స్పందన

### రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పు అని అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.

మిగతా 3లో



# రాజధానికి నీటి కష్టాలకు చెక్



- అందుబాటులోకి 300 ఎంజీడీల గోదావరి జలాలు
- హైదరాబాద్ మహానగర అవసరాలు తీరేలా, అభివృద్ధి, విస్తరణకు అనుగుణంగా నెట్‌వర్క్
- ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రెండు సంవత్సరాల్లో 300 ఎంజీడీల గోదావరి జలాలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో హైదరాబాద్ మహానగర అవసరాలు తీరేలా వాటర్ నెట్‌వర్క్‌కు జలమండలి కార్యాచరణ రూపొందిస్తోంది. ఓఆర్ఆర్ వరకు పూర్తి స్థాయిలో తాగునీటిని అందించడంతో పాటు ఫోర్త్ సిటీ సహా ఇతర అవసరాలు తీర్చేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. హెచ్ఎండీఏ సాయంతో : గోదావరి 2,3 దశల పనులతో పాటు ఆ నీటి వినియోగానికి సమాంతరంగా సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు.

మిగతా 3లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్






# సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ

(మొదటి పేజీ తరువాయి)

బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని పిటిషనర్ కోరారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 143మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందని ఆయన తెలిపారు. అయితే, వాస్తవానికి 163 మంది కార్మికులు ఉన్నారని సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు ధృవీకరిస్తున్నాయని వెల్లడిరచారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు. ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ఠ భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కోర్టుకు కె.బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని పిల్‌లో పేర్కొన్నారు. కాగా, సిగాచి పరిశ్రమ ఘటన తెలంగాణ రాష్ట్రం వారికే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబాలకు కన్నీటి కథలను మిగిల్చింది.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు కలిసి రండి

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం స్థానిక కొడంగల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో మీనాక్షి మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కేంద్రంతో పోరాడుతున్నామని, ప్రజలు సైతం ఇందులో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి తెలంగాణలో జరుగుతోందని తెలిపారు.

**65 వేల ఉద్యోగాలిచ్చాం..**

పాదయాత్రలకు కాంగ్రెస్ పెట్టింది పేరు అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ పాలనలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చాక 65 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. వచ్చే రెండేళ్లలో మరో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు.
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తమ అధినాయకత్వం డిమాండ్ చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముఖం చాటేస్తోందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పూర్తి చేసి తీరుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, బి.మనోహర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ చైర్మన్ రామచల్ల సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ పదిమంది తక్షణమే రాజీనామా చేయాలి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజయ్య డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సభాపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని ఆయన స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మూడు నెలలలోపు స్పీకర్ చర్యలు తీసుకోవాలని, వారిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ చర్యలు తీసుకోకపోతే సుప్రీంకోర్టు సుమోటోగా ఆయా ఎమ్మెల్యేలను ఆరేళ్ల వరకు పోటీకి అనర్హులుగా ప్రకటిస్తుందని తెలిపారు. ఆరేళ్ల వరకు కనీసం వార్డు మెంబర్లుగా కూడా పోటీ చేయడానికి వారు అనర్హులు అవుతారని వ్యాఖ్యానించారు. ఆరు నూరైనా ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నిర్ణయాన్ని పక్కన పెట్టి అధికార పార్టీలోకి వెళ్లిన వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

# మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)



ఇందులో వాటి అధికారాలు, పరిధులు వాటికున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం రాజ్యాంగ మౌలిక సూత్రాల ప్రకారం, పార్లమెంట్ రూపొందించిన చట్టాల ప్రకారం నడచుకోవాల్సి ఉంటుంది. కొత్తగా రూపొందించే చట్టాలు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించేలా ఉన్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, వాటిని రద్దు చేసే అధికారం ఉంది. ఈ క్రమంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు శాసన వ్యవస్థకు, న్యాయ వ్యవస్థకు మధ్య అనేక వివాదాలు తలెత్తాయి. ఎవరు సుప్రీం అన్న ప్రశ్న ఎదురైంది. శాసన వ్యవస్థలో స్పీకర్ లేదా చైర్మన్ సుప్రీం అయినప్పటికీ.. ఆయన తీసుకున్న నిర్ణయాలు న్యాయసమీక్షకు లోబడి ఉంటాయని రాజ్యాంగం చెబుతోంది. తాజాగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును లోతుగా విశ్లేషిస్తే.. రాజ్యాంగ స్వరూపాన్ని మరోసారి గుర్తుచేసినట్టు అర్థమవుతోంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు అన్నది వ్యాజ్యం. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని, నిర్ణీత కాలవ్యవధిలో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని, లేదంటే నేరుగా అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకోవాలని పిటిషనర్లు కోరారు. అనర్హత అభియోగాలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ (ఖైరతాబాద్), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), కాలే యాదయ్య (చేవెళ్ల), సంజయ్ కుమార్ (జగిత్యాల), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి (గద్వాల) ఉన్నారు. వీరిలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీ తరఫున బీఫాం తీసుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. మిగతా నేతలు పార్టీలు మారి కండువాలు కప్పుకోవడం లేదా విప్ బేఖాతరు చేయడం వంటి చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డారని పిటిషనర్లు వాదించారు.
ఆ కేసు తెలంగాణ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు చేరుకుంది. సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. స్పీకర్‌కు గడవు నిర్ణయించి ఆ లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని స్పీకర్ తరపు న్యాయవాదులు వాదించారు. గతంలో అనేక కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చిన తీర్పులు, రాజ్యాంగంలోని కొన్ని అధికరణల ప్రకారం సుప్రీంకోర్టు అధికారాలు ఏంటి అన్నది పిటిషనర్ల తరపు న్యాయవాదులు వివరించారు. కోర్టు విచారణ సమయంలో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేల్లో గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాము పార్టీ మారలేదని, బీఆర్ ఎస్‌లోనే కొనసాగుతున్నామని తెలిపారు. మొత్తంగా ఈ వాదనల అనంతరం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.

**అందుకే మీకు ఈ పని అప్పగించింది..**

ఆ ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ 3 నెలల్లోగా తన వద్దకు వచ్చిన అనర్హత వేటు పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. పార్టీ ఫిరాయింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఎవరైనా విచారణను మరింత జాప్యం చేసే ప్రయత్నాలు చేస్తే, అనుమతించవద్దని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఒకవేళ అలా ఎవరైనా చేస్తే.. ఆ ఎమ్మెల్యేకు ప్రతికూలంగా నిర్ధారణకు రావొచ్చని కూడా వెల్లడిరచింది.

# గొర్రెల పంపిణీ కేసులో దూకుడు పెంచిన ఈడీ..

(మొదటి పేజీ తరువాయి)






దిల్‌సుఖ్ నగర్‌లో ఐదుప్లాట్లు, నగర్‌లో బినామీల పేర్లతో ఇండిపెండెంట్ ఇళ్లు కొనుగోలు చేసినట్లు గుర్తించింది. మనీ లాండరింగ్ జరిగినట్టు గుర్తించింది. గొర్రెల పంపిణీలో ప్రైవేట్ వ్యక్తులతో లాలూచీ పడ్డట్లు నిర్ధారించింది. రైతులకు చెల్లించాల్సిన రూ.2.10 కోట్లు.. అప్పటి సీఈవో రాంచందర్‌తో కలిసి కల్యాణ్ పంచుకున్నట్లు తెలుస్తోంది.
మరోవైపు ఈకేసులో కీలక నిందితుడిగా ఉన్న మొయినుద్దీన్ విదేశాల్లో ఉన్నారు. ఈకేసులో ఏ1గా ఉన్న మొయినుద్దీన్ భార్య ఖాతాలోకి భారీగా నగదు మళ్లించినట్లు గుర్తించారు ఈడీ అధికారులు. మొయనుద్దీన్ భార్య ఉంటున్న మూవీ టవర్స్‌లో తనిఖీలు నిర్వహించారు. ఓవరాల్‌గా గొర్రెల పంపిణీ కేసులో.. రూ. 700 కోట్ల అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు నమోదు చేశారు. గతంలోనే ఏసీబీ పలువురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించింది. ఈ కేసులో పశుసంవర్ధక శాఖ మాజీ ఎండీ రాంచందర్‌నాయక్, మాజీ ఓఎస్డీ కల్యాణ్ సహా మొత్తం 17మందిని ఏసీబీ గతంలోనే అరెస్ట్ చేసింది. కల్యాణ్ సహా కొందరు బెయిల్‌పై బయటకు వచ్చారు. గొర్రె పిల్లల కొనుగోలు కోసం కొండాపూర్‌లోని 'లోలోనా ది లైవ్ కంపెనీ'కి గత బీఆర్ఎస్? ప్రభుత్వం కాంట్రాక్ట్ ఇచ్చింది. ఆ సంస్థకు చెందిన సయ్యద్ ఖాజా మొయినొద్దీన్‌తో పాటు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవసాయి ఏపీలో 18 మంది రైతుల దగ్గర 133 యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేశారు. వీటికి సంబంధించిన 2కోట్ల 10 లక్షలు తమ బినామీల అకౌంట్స్‌లో డిపాజిట్ చేసుకున్నారు. తమకు రావాల్సిన డబ్బును ఏపీలోని వివిధ జిల్లాలకు చెందిన ఇతరుల అకౌంట్స్‌లో డిపాజిట్ అయినట్లు గుర్తించారు. 2023 డిసెంబర్‌లో గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును కాంగ్రెస్ సర్కార్.. ఏసీబీకి బదిలీ చేసింది. అదే సమయంలో ఖాజా మొయినొద్దీన్, ఆయన కొడుకు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసుపై ఈడీ ఫోకస్ నగదు లావాదేవీలు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేస్తుంది.

# సీఎం చేతికి కాళేశ్వరం నివేదిక

(మొదటి పేజీ తరువాయి)



కీలక సమావేశం జరగనుందని తెలుస్తోంది. శుక్రవారం సచివాలయంలో ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బుజ్జా అందజేయనున్నారు. అనంతరం ఈ నివేదికపై వీరు చర్చించనున్నట్లు సమాచారం. వచ్చే కేబినెట్ భేటీలో ఈ నివేదికపై చర్చించి.. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అందులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని నిర్మించింది. అయితే 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని కొన్ని ఫిల్లర్లు కుంగాయి. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని.. అందుకే ఈ విధంగా జరిగిందంటూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం ఈ వ్యవహారంపై ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. 2024, మార్చిలో ఈ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. దాదాపు 15 నెలల పాటు అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ వరకు, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని సైతం ఈ కమిషన్ విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను సైతం ఈ కమిషన్ విచారించింది. గురువారం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్.. ఈ నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు.
అనంతరం ఆయన.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందజేసిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సచివాలయంలో శుక్రవారం జరిగే కీలక సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ సైతం హాజరయ్యే అవకాశముందని తెలిస్తుంది. అనంతరం ఆయన.. కోల్‌కతా బయలుదేరి వెళ్తారనే ప్రచారం సాగుతోంది.

# ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)



ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్లు రోడ్లు నిర్మాణం చేపట్టనున్నారు. హెచ్‌ఎండీఏ టెండర్లు ఖరారు చేయడంతో త్వరలోనే పనులు మొదలు కానున్నాయి. రెండు దశలకు కలిపి రహదారి నిర్మాణానికి రూ.4,030 కోట్లు, 1,003 ఎకరాల భూసేకరణ రూ.591 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. గతంలోనే ప్రణాళికలు : ఓఆర్ఆర్ నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల మీదుగా రోడ్డు నిర్మించనున్నారు. ఈ మండలాల పరిధిలోని మొత్తం 26 గ్రామాల మీదుగా రహదారి వెళ్లనుంది. ఓఆర్ఆర్ ఆర్ఆర్ఆర్ మధ్యలో మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల ఆమనగల్లు గ్రీన్‌ఫీల్డ్ రహదారికి మొదటి అడుగు పడిరది. స్కిల్స్ యూనివర్సిటీకి ఈ రోడ్డు అనుసంధానం అవ్వనుంది. 3o3 వరుసల రహదారిగా దీన్ని నిర్మిస్తారు. భవిష్యత్తులో 4o4 వరుసల రహదారికి విస్తరణకు అవకాశం ఉంది ఆయా రోడ్ల వెడల్పు మొత్తం 100 మీటర్లు. మధ్యలో 20 మీటర్లను మెట్రో/రైల్వే కోసం రిజర్వ్ చేశారు. మూడు లైన్ల సర్వీస్ రోడ్డు, 2 మీటర్ల గ్రీన్‌బెల్ట్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, 2 మీటర్ల ఫుట్‌పాత్, 2 మీటర్లు యుటిలిటీ కారిడార్‌కు కేటాయించారు.
ఏడు మండలాల పరిధిలో ఫ్యూచర్ సిటీ : అయితే రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని ఏడు మండలాల పరిధిలోని 56గ్రామాల పరిధిలో ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు సంకల్పించుకుంది. దీంతో 56 గ్రామాల్లో 765.28 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో భావినగరం నిర్మించి, ఫ్యూచర్ సిటీ విధులు, కార్యకలాపాలు హెచ్‌ఎండీఏ తరహాలో ఉండాలని నిర్ణయించింది. ఇప్పటికే భావినగర అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్‌ఎంసీ తరహాలో ఫ్యూచర్ సిటీని మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయనున్నారని అధికారులు, ప్రజలు యోచిస్తున్నారు. కానీ అనుకున్న దానికి భిన్నంగా భావినగర అభివృద్ధి సంస్థను కేవలం అభివృద్ధి కార్యకలాపాలకే పరిమితం చేసింది. ఈ గ్రామాల్లో రాబోయే రోజుల్లో రానున్న ఇళ్లు, ఐటీ సంస్థలు, బహుళ అంతస్తుల భవనాలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలకు సంబంధించిన లేఅవుట్లు, నిర్మాణాలకు అనుమతులను ప్రభుత్వం జారీ చేయనుంది. దీంతో ఫ్యూచర్‌సిటీలో ఉన్న గ్రామాల్లో పరిపాలన యథాతథంగా కొనసాగనుందని అధికారవర్గాల నుంచి సమాచారం.

# రాజధానికి నీటి కష్టాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)



దీంతో పాటు జలమండలి మిషన్ భగీరథకు ఇస్తున్న 30 ఎంజీడీల తాగునీరు అందుబాటులోకి రానుంది. ఓఆర్ఆర్ ఫేజ్2 తాగునీటి సరఫరా పథకంలో భాగంగా జీహెచ్ఎంసీ వెలుపల, ఓఆర్ఆర్ లోపల ఉన్న గ్రామాలకు తాగునీటిని అందించేందుకు జలమండలి 71 రిజర్వాయర్లను నిర్మాణం చేసింది. ఇవ ఇన్నీ పూర్తికాగా ఇందులో 52 ఉపయోగంలోకి వచ్చాయి. మిగిలినవి మొదలవ్వడానికి సిద్ధంగా ఉన్నా నీరు అందుబాటులో లేక వృథాగా ఉన్నాయి. వీటికి మిషన్ భగీరథ నుంచి రావాల్సిన 30 ఎంజీడీలే ఆధారం. హెచ్ఎండీఏ సహకారంతో నియో పోలిస్ వాటర్ సప్లయి ట్రంక్ మెయిన్, పంపింగ్ స్టేషన్‌ను కట్టించనున్నారు. దీంతో పాటు 45 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కేంద్రానికి రూ.298 కోట్లు వ్యయం కానుంది. ఈ నిధులను హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) అందించనుంది. దావరి 2,3 దశలతో అందుబాటులోకి వచ్చే నీటిని సమర్థంగా వాడుకుంటే 2030 సంవత్సరం వరకు నూతనంగా ఏర్పడే డిమాండ్‌నూ తీర్చవచ్చు. గోదావరి జలాల్లో 15 టీఎంసీలను ఘన్‌పూర్ వద్దే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేసి అక్కడ నుంచే నేరుగా వివిధ ప్రాంతాలకు సరఫరా చేయనున్నారు. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న 3000 ఎంఎం రింగ్ మెయిన్‌కు అనుసంధానం చేసి పశ్చిమ ప్రాంతానికి సరఫరా చేస్తారు.

ఉస్మాన్‌సాగర్ వద్ద 120 ఎంఎల్‌డీ, హిమాయత్‌సాగర్ వద్ద 70 ఎంఎల్‌డీల ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి కొత్తగా విస్తరిస్తున్న ప్రాంతాలకు సరఫరా చేయనున్నారు.

ఫోర్త్‌సిటీ, ఇతర బల్క్ సప్లయిలు, కొత్త ప్రాజెక్ట్‌లు, పరిశ్రమలకు అదనంగా వంద ఎంజీడీలు అవసరం అని ప్రాథమికంగా అంచనా వేశారు. డిమాండ్, నీటి లభ్యతను అనుసంధానం చేసి ప్రాధాన్య ప్రాజెక్టులకు సరఫరా చేయడంపై జలమండలి దృష్టి సారించింది. ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాలు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతున్నప్పటికీ భూగర్భ జలమట్టం మాత్రం తగ్గుతోంది. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే భూగర్భ జలాలు కూడా క్రమంగా తగ్గుతూ పోతున్నాయి. రాష్ట్రంలోని మెజార్టీ జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అంతటా భూగర్భ జలమట్టం పడిపోయింది. నేలలోకి ఇంకే నీటి కన్నా, వినియోగం పెరుగుతుండటంతోనే భూగర్భ జలమట్టం క్రమంగా పడిపోతోంది. చాలా ప్రాంతాల్లో తాగేనీరు ఏ మాత్రం పనికిరాదని అధ్యయనాలు చెబుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో సాగుకు కూడా పనికిరాదని తేలింది. ఫ్లోరైడ్, నైట్రేట్, ఐరన్, ఆర్సెనిక్ లాంటి రసాయన అవశేషాలు పలుచోట్ల నిర్దేశిత పరిమితికి మించి ఉన్నట్లు కేంద్ర భూగర్భ జలమండలి గుర్తించింది.





## పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులుకు ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్

- **రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్**

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పోలీసు అధికారులకు పదవీ విరమణ పొందిన టివి హనుమంత రావు, అడిషనల్ డీసీపీ,స్పెషల్ బ్రాంచ్, ఎం సుగుణ, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్, మహమ్మద్ షర్ఫుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీసీఎస్ ఎల్ బి నగర్ డి రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, కంట్రోల్ రూమ్ మహమ్మద్ ఫైజుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్ సీఐ సెల్, వి సాగర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, మహమ్మద్ షంషీర్ ఖాన్, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ భువనగిరి లకు సీపీ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ పోలీస్ కార్యాలయం లో సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, డిసిపి ఎస్బి జి నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సిఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ పోరాటపలితమే మాదిగలకు 9%రిజర్వేషన్

**-మారాష్ట్రంలో మావాటా నినాదంతో పదేళ్ల ఉద్యమం**

**-మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ డా., పిడమర్తి రవి**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



ప్రాణత్యాగాలు, వందలాది కేసులు, జైలు జీవితాలు గడిపి కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ మాదిగ జేఏసీ స్థాపించడం జరిగిందని పిడమర్తి రవి అన్నారు. గత కాలపు మాదిగ ఉద్యమం రాష్ట్రంలోని హైదరాబాదు మరియు జిల్లా కేంద్రాలకే పరిమితమైన రోజుల్లో ఉద్యమ నినాదాన్ని ఢిల్లీకి తీసుకుపోయి, ఢిల్లీ కేంద్రంగా ఉద్యమ కార్య చరణ కొనసాగించడం జరిగిందని తెలిపారు. అప్పటి మాదిగ ఉద్యమం మూస ధోరణిలో కొనసాగుతున్న క్రమంలో మంద కృష్ణ ధోరణి రాష్ట్ర మాదిగలకుఏమాత్రం ఉపయోగ పడదనికి గ్రహించి మా రాష్ట్రం లో మా వాటా అనే నినాదంతో మాదిగ జేఏసీ ని స్థాపించి వర్గీకరణలో కొత్తదండోరా వేసామని అన్నారు. మాదిగ జేఏసీ దళితుల్లో ఒక కులం మరో కులాన్ని నిందించకుండా ఎవరి జనాభా ఎంత ఉంటే వారికి వాటదక్కాలని పదేళ్ల ఉద్యమం నిరంతరంగా కొనసాగిందని గుర్తు చేశారు. మాదిగ జేఏసీ పోరాట ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ లు కేటాయించేలా చేసింది అని తెలిపారు. మాదిగ జేఏసీ ఏర్పాటు చేసి 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ తో 10 ఏళ్లు కొట్లాడాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

మాదిగ జేఏసీ నినాదం అయిన 12%రిజర్వేషన్‌కు తెలంగాణ మాదిగ సమాజం అంగీకారం తెలిపిందని అన్నారు. అందుకే తెలంగాణ లో మంద కృష్ణ నాయకత్వాన్న కాదని మాదిగ జేఏసీ చేపట్టిన వర్గీకరణ పోరులో విద్యార్థులు యువత ముందుండి నడిచారని జాతి ఉద్యమాన్ని గెలిపించిన వారందరికీ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ,దళిత సంఘాల నాయకులు దంతూరి చంద్రశేఖర్,కిషన్,బాలు నాయక్,రవిచందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**తార్నాక, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఎసిపి జగన్ విద్యార్థులకు సూచించారు. తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ఇన్వెస్టిట్యూర్ సేర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గాఎ.సి.పి. జగన్, పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి,ఎ.జి.యం. బాల పరమేశ్వరావు లు పాల్గొన్నారు. విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ వారికి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బ్యాడ్జెస్ ను వారు అందజేశారు.

ఈ సందర్భంగా ఎసిపి జగన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం అలవరచుకోవాలని వారి వారి బాధ్యతలను వారు నిర్వర్తించాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మంచి చదువులు చదివి బాధ్యతాయుతంగా భవిష్యత్తులో సమాజానికి మేలు చేసే విధంగా ప్రతీ విద్యార్థి పాటు పడాల్సిందిగా తెలిపారు. జియం గోపాల్ రెడ్డి విద్యార్థులలో నాయకత్వలక్షణా లను పెంపొందించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని అభినందించా రు. ఎజియం బాలపరమేశ్వరావు మాట్లాడుతూ చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అభిరుచిగా అలవరచుకోవాలని తెలిపారు.

పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాల వారు ఇచ్చినటువంటి బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాల ని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్&డి.హెడ్ మనోహర్, హైస్కూల్ కో ఆర్డినేటర్. ఆజాద్, ఈ చాంప్స్ ఆర్డి హెడ్ మహేశ్వరి, ఈచాంప్స్ కోఆర్డినేటర్ లక్ష్మీ భవాని,ఈ కిడ్జ్. కో ఆర్డినేటర్ నూర్, హైస్కూల్. ఎ.డి. సురేష్, ఈ చాంప్స్ వి.పి, షాహీన్, పిఈటి నరేష్, ఏఓ మహేందర్, ప్రజల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది ఓ చారిత్రాత్మక తీర్పు

(మొదటి పేజీ తరువాయి)



రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే తాను చెప్పిన నీతులకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు కేటీఆర్. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇవాళ( గురువారం) విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఏళ్ల తరబడి పిటిషన్లను పెండిరగ్‌లో పెట్టడం సరి కాదని ధర్మాసనం అభిప్రాయపడిరది. తాజా తీర్పుతో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

## మహంకాళీ అమ్మ ఈదమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు

- **ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు**

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ లోని మహంకాళీ అమ్మ ఈదమ్మ ఆలయాలలో బోనాల పండగను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మ వార్లను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మహంకాళి అమ్మ ,ఇదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు రంగంలో తెలంగాణ యువతి, యువకులకే ఉద్యోగ అవకాశా లు వచ్చేటట్టుగా ఒక ప్రత్యేక మైన చట్టం తీసుకురావాలని శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికే హైదరాబాదులో ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, దీని వలన తెలంగాణ యువత మానసిక ధైర్యం కోల్పోయి ఆత్మహత్యల కు పాల్పడుతున్నారని, దీని వలన తెలంగాణ పౌరులకు తీవ్ర అన్యాయం జరుగుతుంద ని శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిబంధనలను కఠిన తరం చేసి స్థానికులకే ఉద్యోగ అవకాశా లు వచ్చేటట్టుగా కృషి చేయాలని శ్యామ్ సుందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- **బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్,గంధం నాగేశ్వర్ రావు**

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**



హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం లోని పటేల్ గుంటచెరువు మరియు హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు మరియు కాప్రా చెరువు మరియు రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువు ల్లో పూడిక తీత మరియు సుందరీకరణ గురించి

చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా వచ్చి చెరువులను సందర్శిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ గంధం నాగేశ్వర్ రావు, మహేష్‌గౌడ్ నవీన్ గౌడ్ కాలేరు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2 న స్పాట్ అడ్మిషన్స్

- **ప్రిన్సిపల్ డాక్టర్ వేణు గోపాల రెడ్డి,**

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ 2025 2026 సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు గాను ఇంకా ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్ , ఘనపూర్ స్టేషన్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఆగస్ట్ 2 వ తేదీ శనివారం రోజున స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించబడును. ఆసక్తి కలిగిన వారు పాఠశాలలో సంప్రదించ గలరని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అతివేగం.. అకాలమరణానికి పిలుపు!

- **సమాజాన్ని కలవరపెడుతున్న యువతలో వేగ ధోరణి**

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**



వారు నవ్వుతూ వెళ్లారు... మళ్లీ రారు. వయసు పదిహేను నుంచి ఇరవై ఐదు మధ్య ఉన్న యువకుల ప్రాణాలు.. ఇటీవలి కాలంలో రోడ్లపై వేగాల బలి అవుతున్నాయి. బైక్ మోడిఫై, సైలెన్సర్ రిమూవ్, గల్లీల్లో స్పీడ్ ట్రయల్స్, జనాల్లో మధ్యబజారులో బర్త్‌డే స్టంట్లు – ఇవన్నీ ఇప్పుడు ట్రెండ్ కాదు, మృత్యువుకు మించే మార్గాలు అయ్యాయి.

**వీధుల్లో వేడుకలు..**
**వేదనల మార్గమవుతున్నాయా?**

ఇంట్లో జరగాల్సిన పుట్టినరోజు వేడుకలు, బహుమతులపై ఆనందించాల్సిన సందర్భాలు – ఇప్పుడు యువత రోడ్ల మీద మ్యూజిక్ పెట్టి బైక్‌లు, కార్లపై వేగం చూపించడం ద్వారా తమ సంతోషాన్ని ప్రకటించుకుంటోంది. కానీ ఆ వేడుకల్లో ఒక్క తప్పు ప్రాణం తీస్తోంది. వేగం అనేది ఆనందానికి కాదు, అకాలమరణానికి మార్గం అవుతోంది.

**ఓ బైక్ కోసం ప్రాణం.. మరో బైక్ వల్ల ప్రాణం పోవడం!**

ఒకవైపు తల్లిదండ్రులు బైక్ కొనలేదనే బాధతో కొడుకు ఉరేసుకున్న వార్త, మరోవైపు అదే వాహనంపై వేగం చూసేందుకు వెళ్ళిన యువకుడు అదుపుతప్పి ప్రాణం కోల్పోయిన ఘటనలు దేశంలో ప్రతివారం వినిపిస్తున్నాయి.

ఇవి ఒక్కో కుటుంబాన్ని కన్నీటిలో ముంచుతున్నాయి. జీవితంలో ముందుకెళ్లాలని చూసే తల్లిదండ్రుల ఆశలు... తమ కన్నుల ముందే అడియాశలు అవుతున్నాయి.

**వేగం వెనుక ఉన్న బాధ్యతారాహిత్యం**

వేగంగా వాహనాలు నడపడం కేవలం ఒక ప్రమాదకర అలవాటు కాదు – అది చట్ట ఉల్లంఘన. కానీ యువత దీనిని స్టైల్, గర్వం, ఫ్యాషన్‌గా చూస్తోంది.

ట్రాఫిక్ పోలీసుల చేతుల్లోకి పడినా, వారిపై కేసులు నమోదైనా, వారికి మాత్రం తాత్కాలిక అటకెక్కిన అనుభూతి తప్ప – జీవితం విలువే తెలియదు.

గతంలో హైదరాబాద్‌లో ఫ్లైఓవర్‌పై వేగంగా నడిపిన కారు కింద పడిపోయి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఇద్దరూ మృతి చెందిన ఘటన దేశాన్ని షాక్‌కు గురి చేసింది. ఆ కారులో గంజాయి కనిపించింది. మరి ఇలాంటి సంఘటనలు కళ్లముందు చూస్తున్నా మార్పు ఎక్కడ?

**గారాబమే? లేక గాపరామీనా?**

తల్లిదండ్రుల ప్రేమ పేరుతో పిల్లలు అడిగిన ప్రతిదీ వెంటనే ఇవ్వడం, వారి అల్లరి, వేగవేధనలను 'వయస్సు అలాంటిదే' అని మన్నించడం – అనేకమంది తల్లిదండ్రులు చేస్తున్నారు. కానీ అదే ప్రేమ... అదే గారాబం... చివరకు వారి కన్నవారిని కోల్పోయే దారికి తీసుకెళ్తోంది.

కంటివెంట కన్నీళ్లు పెట్టుకొని మాట్లాడే తల్లిదండ్రుల మాటల్లో, "అప్పట్లో బైక్ కోసం ఎంతగా పట్టుబడ్డాడో... ఇప్పుడు అదే బైక్ అతన్ని తీసుకెళ్లింది" అనే వాక్యాలు చలించేస్తున్నాయి.

**యువతే కాదు – సమాజమే బాధ్యత వహించాలి**

ఈ వేగ సంస్కృతి కేవలం కుటుంబాలకే కాకుండా సమాజానికే ముప్పుగా మారుతోంది. పాదచారుల ప్రాణాలకు హాని, ట్రాఫిక్ జామ్‌లు, అకాల మరణాల శాతం పెరుగుతోందంటే – ఇది మౌనంగా చూసిపోదగ్గది కాదు.

పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యాసంస్థల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలి. పిల్లలు ఏదైనా కొత్త వాహనం కొనాలంటే, ఫైనాన్షియల్ ఎలిజిబిలిటీతో పాటు – డ్రైవింగ్ లైసెన్స్, ట్రైనింగ్ తప్పనిసరి చేయాలి.

**ప్రతి వేగం వెనుక ఒక కన్నీటి కథ ఉంది.**

ఈ రోజున యువత 'ఓ మై గాడ్..ఎంత స్పీడ్!' అని ప్రశంసల కోసం బతుకుతుంటే... రేపు వారి కుటుంబాలు 'ఓ మై గాడ్.. ఎందుకిలా జరిగిందీ!' అంటూ శోక సంద్రంలో మునిగిపోతున్నాయి.

వేగం చూపించే బదులు... విలువ చూపించాలి.

రోడ్డుపై స్టైల్‌కు బదులు, జీవితంపై స్థిరత ఏర్పరుచుకోవాలి.

అప్పుడు మనం మన కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఒక నిజమైన బలం అవుతాం.

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

- **ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తా నుండి సాయినాథ్ పురం వరకు**
- **జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్**

**మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:**






కమిషనర్ జిహెచ్ఎంసి వారి ఆదేశానుసారము ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం 138 మౌలాలి డివిజన్ ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తా నుండి సాయినాథ్ పురం వరకు ,గీతా నగర్ కాలనీ యందు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్ సికింద్రాబాద్ జోన్ పాల్గొని అధికారులను సమన్వయ పరచు తగు సూచనలు చేసినారు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎంటమాలజీ, పేదరిక నిర్మూలన విభాగం అధికారులతో వారి వారి విభాగాలు ఈ విధంగా ప్రజలకు సేవలు అందించాలో సూచించినారు,

ఇంజనీరింగ్ విభాగం వారు వర్షాకాలం రోడ్ లపై పడిన గుంటలను వెంటనే పూడ్చాలని, రోడ్పై నీరు నిలచరాదని, స్టామ్ వాటర్ డ్రైనేజీ లలో చెత్త ప్లాస్టిక్ ఉండరాదని తెలిపినారు, రోడ్లపై పదాచారులకు ఇబ్బంది కలిగించు అనాధికారిక షెడ్యూస్ డబ్బాలు తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపినారు.

అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జీవిపిలో చెత్త ఉండరాదని చెత్తాచెదారం ఎక్కడ కూడా పేర్కొనిపోయి ఉండరాదని నిర్లక్ష్యం వహించరాదని పారిశుధ్య విభాగం వారికి సూచించారు, వర్షాకాలం అయినందున మురికి కుంటలలో నీరు నిలిచిన ప్రాంతాలలో మరియు ప్రతి ఇంటికి మలేరియా లార్వీ సైడ్ పిచికారి చేయాలని ప్రతిరోజు సాయంత్రం ఫాగ్గింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని

ఇంటింటికి మలేరియా ఆపరేషన్లు నిర్వహించాలని ఎండమాలజ విభాగం వారిని కి తెలిపినారు, మరియు బహిరంగ చెత్త వేయు ప్రాంతాలను, ఇంటింటి చెత్త ఆటో టిప్పర్ కు ఇవ్వని వారిని గుర్తించి స్వచ్ఛ ఆటో కు మాత్రమే చెత్తను అందించాలని జీవీపీ ప్రాంతంలోని నివాసులకు అవగాహన కల్పించాలని పట్టణ పేదరిక నిర్మూలన విభాగం డిపిఓ మల్లికార్జున్, పుష్పా సీఓ, కి సూచనలు చేసినారు.

అదేవిధంగా ప్రత్యేక డ్రైవ్ పనులు పర్యవేక్షణ చేసినారు, ప్రజలకు సేవలు అందించుటలో నిర్లక్ష్యం వహించరాదని స్పెషల్ శానిటేషన్ కార్యక్రమాలు ప్రతి వార్డుకు రెండు రోజుల చొప్పున నిర్వహించుచున్నట్లు తద్వారా పేరుకుపోయిన చెత్తాచెదారాలు మట్టి కుప్పలు తదితరాలు తొలగించుచు

న్నట్లు కార్యాలయ ముఖ్య అధికారులు సెక్షన్ హెడ్స్ తమ సిబ్బందితో అందరూ ఉదయం 5:30 గంటలకు హాజరుకావాలని తెలిపినారు. నిర్లక్ష్య వహించినచో చర్యలు తీసుకొనబడునని వర్షాకాలంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ సఫిల్ గూడ కూడా నుండి సాయినాధపురం వరకు మరియు గీతా నగర్ కాలనీ యందు కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది.

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్ రవి కిరణ్ శ్రీ లక్ష్మణ్ ఈ ఈ, మహేష్ ,డిఈ, మధురిమ ,ఏఈ, నరేందర్ వర్క్ ఇన్స్పెక్టర్, డాక్టర్ కె మంజుల వైద్యాధికారిణి, ఉమామహేశ్వరి ఆర్టికల్చర్ అధికారిని రవీందర్, శ్రీనివాసరావు టౌన్ ప్లానింగ్ అధికారి మరియు చింత శ్రీనివాస్ శా.సూపర్వైజర్ వనజ ఎంటమాలజీ సూపర్వైజర్ అహమ్మద్ చైన్ మెన్, పారిశుద్ధ్య విభాగం శా.జవాన్ అజయ్ యాదగిరి, భారతి అంజమ్మ కిష్టమ్మ రవి తదితర ఎస్ఎఫ్ఏలు మరియు గీత నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ మరియు తదితరులు పాల్గొనినారు,

# వాసుదేవ్ మ్యూచువల్ సొసైటీ సేవలు మరింత విస్తరించాలి

- **మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరి**

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు:**






మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీలో వినియోగదారు లకు చక్కని సేవలందిస్తూ మూడవ బ్రాంచిని ప్రారంభించుకుంటున్న వాసుదేవ్ మ్యూచువల్ సొసైటీ సేవలు మరింత విస్తరించాలని మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరి అన్నారు. రైతులు,చిన్న వ్యాపారు లు, మహిళలు, ఉద్యోగ విరమణ పొందినవారి కి ఆర్థికభద్రత కల్పించ డమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వాసుదేవ్ మ్యూచువల్ ఎయిడె డ్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ బ్రాంచి, తమ సేవల విస్తరణ లో భాగంగా రాంపల్లి క్రాస్ రోడ్‌లో మూడవ బ్రాంచిని గురువారం ప్రారంభించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరి, జనగామ డిఎంహెచ్ఓ మల్లికార్జునరావు, వ్యాపారవేత్త రాము యాదవ్, తులసి హాస్పిటల్ జీఎం శ్రీనివాసరెడ్డి, జీనియా హాస్పిటల్ జీఎం డా. పూర్ణ చంద్రరెడ్డి, వాసుదేవ్ సొసైటీ చైర్మన్ కావూరి రామారావు, ఎండి వై.నాగేశ్వరరావు, సీఈఓ మురళీకృష్ణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేడ్చల్ డిఎంహెచ్ఓ ఉమాగౌరీ మాట్లాడుతూ. నాగారంలో ప్రారంభమైన వాసుదేవ్ మ్యూచువల్ సొసైటీ అకుంఠిత దీక్ష, పట్టుదల వినియోగదారులకు చక్కని సేవలందిస్తూ మూడవ బ్రాంచిని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, జిల్లాలో మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభించి ప్రజలకు సేవలందించాలని కోరారు. వాసుదేవ్ సొసైటీ మొదటి శాఖ జిడిమెట్ల, రెండో శాఖ ఉప్పల్‌లో ప్రారంభించి, ఇప్పుడు రాంపల్లిలో మూడో శాఖతో విస్తరిస్తున్నట్టు డాక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. చైర్మన్ రామారావు మాట్లాడుతూ.. ఇప్పటివరకు 6000 కుటుంబాలకు సేవలందిస్తూ రూ.7 కోట్ల టర్నోవర్ సాధించామని, మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్నట్టు పేర్కొన్నారు.

చిన్న వ్యాపారులకు రుణాల ద్వారా మద్దతు ఇస్తున్నట్టు చెప్పారు. మేము మా శాఖల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు, వారి ప్రతిభను గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటంబాలను ఆర్థిక చేయూతనిస్తున్నామన్నారు. అంతేకాక చిన్న మరియు మధ్యతరగతి వ్యాపారస్తులకు వారి వ్యాపార అభివృద్ధికి రుణాలను మంజూరు చేస్తున్నాము. కావున సభ్యులు మరియు ప్రజలు వాసుదేవ్ సొసైటి సేవలను వినియోగించుకావాలని కోరుకున్నారు. ఎండీ నాగేశ్వర రావు, సీఈఓ మురళీకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగ విరమణ అనంతరం కోఆపరేటివ్ రంగంలో సేవలందించడం గర్వంగా ఉందన్నారు. డిపాజిట్లపై 15% వడ్డీతో పాటు నెలవారీ వడ్డీ అందించే సౌకర్యం ఉందన్నారు. నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం మూడు శాఖల్లో 20 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యు. శ్రీనివాసరావు, ఏరియా మేనేజర్ కె. నాగరాజు, ఏజీఎం సురేష్, బ్రాంచ్ మేనేజర్ రాంబాబు, పి.శేఖర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణ భూమి పూజ

- **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కుషాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం లో కాప్రా మున్సిపాలిటీ,చర్లపల్లి డివిజన్, కుషాయిగూడ శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ లో గురువారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యం లో శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రామచంద్ర రెడ్డి, తిరుమల్ రెడ్డి, వీణా, దేవి గీత తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు..ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,నాయకులు నేమురి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గంప కృష్ణ,బి.వి. నరసింహారెడ్డి, ఎస్ ఏ రహీం, తాళ్ల వెంకటేష్ గౌడ్, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి, చల్ల వెంకటేశ్, శేఖర్ నాయక్, బాలాజీ, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## శిరిడి సాయిబాబా దేవస్థానం 17వ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు

- **నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప శ్రీనివాసరెడ్డి**

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం ,నాగారం మున్సిపాలిటీ లో శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి మరియు శిరిడి సాయిబాబా దేవస్థానం 17వ వార్షికోత్సవానికి ప్రత్యేక పూజలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి , ఈ కార్యక్రమంలో అన్నం రాజు సురేష్, నాగారం మున్సిపల్ డీజేఎస్ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సత్యం సాగర్, బోర్వెల్ శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జి.సాయిలు, ఏం శ్రీనివాస్ రెడ్డి భద్రు నాయక్, వెంకటేష్, సాయికుమార్ గౌడ్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నిధులను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసిన ప్రజానీకం

- **సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్ షిప్ మరియు సూర్య నగర్ కాలనీ లోని బిటి రోడ్ల మరమ్మతుల పనుల కోసం 65 లక్షలు రూపాయలు విడుదల.

బస్తీ బాటలో వెలువడిన సమస్యలకోసం నిరంతరం కృషి నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జనప్రియ టౌన్ షిప్ వాసులు మరియు కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో జనప్రియ టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి జి.సుదర్శన్, టి శ్రీకాంత్ రెడ్డి, కె.రాజేష్,బెల్లం శ్రీనివాస్, కె.సాయి కిరణ్ గౌడ్, వి.శ్రీనివాస్,బాల్ రాజ్ గౌడ్,జోష్,మహేష్ నాయక్,ప్రభాకర్ రెడ్డి, ఫసియుద్దీన్,మని,పర్వతాలు,మల్లు, కె.సురేష్ గౌడ్, ఎం.జయంత్ గౌడ్,వంగవీటి ప్రిన్స్,గడ్డం వినీష్ యాదవ్,పాషా,వెంకట్ , రాకేష్,నజ్మా,సోనీ,ఇష్రాత్ బాను,లక్ష్మి పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య మలేరియా సిబ్బంది స్పెషల్ డ్రైవ్

**ఏఎస్ రావునగర్, తెలంగాణ ముచ్చట్లు :**

వర్షాకాలం సందర్భంగా జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య,మలేరియా సిబ్బంది గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు.అశోక్ నగర్, శ్రీనివాస్ నగర్, ఏ ఎస్ రావునగర్ పార్క్ లలో చెత్తా చెదారాన్ని తొలగించి వేశారు. దోమల నివారణకు స్ప్రే పిచికారీ చేశారు. ఆగస్టు 8 వరకు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా డిసి జగన్, ఈఈ నాగేందర్,డిఈ బాలకృష్ణ, టౌన్ ప్లానింగ్ డిసిపి కృష్ణమోహన్,ఏఎమ్ హెచ్ఓ మధుసూదన్,ఎంటమాలజీ ఏఈ డి.రమేష్,శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్,డిపిఓ దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
శుక్రవారం-01- ఆగస్టు 2025






# బిసి బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహారదీక్ష

- యుపిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహారదీక్ష చేపడుతున్నట్లు యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపారు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వృధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇంకెన్నాళ్లు బిసిలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే 42 శాతం బిల్లును ఆమోదించాలన్నారు. రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కవిత అక్క నేతృత్వంలో పోరాడతామన్నారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లు కోసం జరిగే 72 గంటల పాటు నిరాహారదీక్షలో బిసిలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం 72 గంటల నిరాహర దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాలు ఎం.భారతి, జిల్లా నాయకురాలు గట్టు కరుణ, యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, నేతలు ఉదయ్‌కిరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.





# స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో దంత వైద్య శిబిరం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం పాఠశాల చిన్నారులకు దంత వైద్య శిబిరం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు వారి దంతాలను వైద్యులకు క్షుణ్ణంగా పరిశీలించి దంత సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. స్థానిక మమత దంత వైద్య కళాశాల వైద్యులు పాఠశాల చిన్నారుల పళ్ళు వరుసలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అవసరమైన వారికి వైద్యులు చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు చిన్నారులకు పలు దంత సలహాలను తెలియజేశారు. చాక్లెట్లు, రంగురంగుల తినుబండారాలను తినడం వలన దంతాలకు హాని జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం దంతాలను పరిశుభ్రం చేసుకున్న తర్వాతనే ఏవైనా తినాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శరీర ఆరోగ్యానికి దంత సంరక్షణ కీలకమని తెలిపారు. అందుకే పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు దంతాలను సంరక్షించుకోవడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల దంత సంరక్షణ పట్ల జాగ్రత్తలు పాటించినప్పుడే పిల్లల ఆరోగ్యం ఉత్తమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతని సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూషణం కు వినతి

- ఆర్ యు బి , ఆర్ ఓ బి పనులు త్వరగా చేపట్టాలని
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**



సికింద్రాబాద్ డిఆర్‌ఎమ్ కార్యాలయం లో సికింద్రాబాద్ డిఆర్‌ఎమ్ గోపాలకృష్ణన్, సౌత్ సెంట్రల్ రైల్వే, రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూషణం ని మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ఆర్ యు బి మరియు ఆర్ ఓ బి పనులు త్వరగా చేపట్టాలని వినతి పత్రం అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . అందుకుగాను సికింద్రాబాద్ డిఆర్‌ఎం మరియు రైల్వే చీఫ్ ఇంజనీర్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ యు బి/ఆర్‌ఓబి పనులు కొరత గతిన చేపట్టాలని, భూదేవి నగర్ (ఆల్వాల్) రైల్వే స్టేషన్ పాదచారులకు దారి కొరకు అడిషనల్ గేటు ఏర్పాటు చేయాలని ,
శ్రీనగర్ కాలనీలో (మౌలాలి) డ్రైనేజీ కొరకు ఐలా స్థలం గుండా వెళ్లేందుకు అనుమతి తీసుకొని డ్రైనేజీ పైపులైను వేయాలని,
తాళ్లబస్తీ ఇక్రిసెట్ కాలనీ ఈస్ట్ ఆనంద్ బాగ్ లో రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని. వాజ్పేయి నగర్, నేరేడిమేట్ (బి పి 8) అర్ యు బి పనులు త్వరగా చేపట్టాలని అదే విధంగా చంద్రగిరి వినాయక్ నగర్ కాలనీలో రైల్వే స్థలంలో నీరు నిల్వ ఉన్నచోట డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని.
ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు జె ఎ సి వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, చిన్న యాదవ్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, బంటి, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బోనాలు ఉత్సవాలు భారీ బందోబస్ పర్యవేక్షించిన

**రాచకొండ సిపి సుధీర్ బాబు**

ఉప్పల్ లో బోనాలు ఉత్సవ సందర్భంగా భారీ బందోబస్ ఏర్పాటు పర్యవేక్షించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించా రు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో బోనాలు ఉత్సవ జరుగుతున్న సందర్భంగా ఏరియాలలో పోలీస్ భారీ బందోబస్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న అనుమానం ఎవరిపై వచ్చిన స్పందించాలని పోలీసులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు లేకుండా చూడాల ని అధికారులను ఆదేశించినరు.





## తెలంగాణ గవర్నమెంట్ మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ పంపిణీ

- అత్యాధునిక క్లూస్ పరికరాలు పరిశీలించారు
- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్

**నేరేడ్ మెట్, తెలంగాణ ముచ్చట్లు:**



నేరేడ్ మెట్ డివిజన్ లో రాచకొండ కమిషనరేట్మి నిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్ నుండి కొత్త చట్టాలకు అనుకూలంగా మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ను తెలంగాణ గవర్నమెంట్ పంపిణీ చేశారు.
అందులో భాగంగా రాచకొండ కమిషనర్ కి ఒక మొబైల్ వ్యాన్, అందులో కొన్ని అత్యాధునిక క్లూస్ పరికరాలు పొందుపరిచారు. దీనిని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ , రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరేడ్ మెట్ నందు పరిశీలించారు.
ఈ కార్యక్రమాల్లో అడిషనల్ డీసీపీ శ్యామ్ సుందర్, ఆడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సిసిఆర్బి ఏసిపి రమేష్, ఆర్ఐ సుభాన్ గౌడ్, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ అనిల్, క్రైమ్ సీన్ ఆఫీసర్ నీలిమ, ఎస్ ఐ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ వాలా నేషనల్ ఎడ్యుకేషన్ టెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

**ఏ.ఎస్.రావు నగర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఫిజిక్స్ వాలా నేషనల్ స్కాలర్షిప్ కమ్ అడ్మిషన్ టెస్ట్ బ్రోచర్ ను గురువారం ఏ.ఎస్.రావు నగర్ బ్రాంచిలో అకడమిక్ సీఈఓ డాక్టర్ ఎరుకల మునిందర్ ఆవిష్కరించా రు. ఈ ఏడాది అక్టోబరులో నిర్వహించనున్న పరీక్షకు దేశ వ్యాప్తంగా ఉన్న ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు హాజరు కావచ్చన్నారు.
ప్రతిభ కనబర్చిన స్టూడెంట్స్ జేఈఈ, నీట్ బ్రిడ్జి కోర్సులతో పాటు ఇంటర్ ఉచిత విద్యను అందిస్తామ న్నారు.గత ఏడాది 5,400 స్కూల్స్ నుంచి 1.92 మిలియన్ స్టూడెంట్స్ ఎగ్జామ్ రాశారన్నారు. రూ.153 కోట్ల విలువైన స్కాలర్షిప్స్ అందించా మని, ఈ ఏడాది రూ.200 కోట్ల విలువైన విద్యను ఉచితంగా అందిం చాలని నిర్ణయించామన్నారు.
ఈ కార్యక్రమంలో బిజినెస్ హెడ్ పోలం శ్రీనివాస్, సెంటర్ హెడ్ సుబ్రమణ్యం, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అసోసియేట్ బిజినెస్ హెడ్ కిరణ్, ముఖ్య అతిథి డాక్టర్ మహమూద్ మహబూబ్ భాష, ఎస్సైలు సతీష్, విజయ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు...

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 12వ వార్డు నందు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల శంకుస్థాపన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు పాల్గొని ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి కల నెరవేరుతుందని వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ కృషితో వైరా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన జాతర ప్రారంభమైందని తెలియజేశారు శంకుస్థాపన కార్యక్రమంలో కట్ల శ్రీకాంత్, కట్ల నాగరాజు, బండ్ల కృష్ణ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబా

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాను రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ నియమించారు.
హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా పనిచేసిన బాజీ బాబాను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని యువకుడిగా ఉత్సాహవంతుడిగా ప్రస్తుత రాజకీయాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న బాజీ బాబా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలో చేరటం మరియు కీలక బాధ్యతలు తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.ఖమ్మం జిల్లాలో ముస్లిం లీగ్ పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిరంతరం వారి పక్షాన ఉండి పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా షేక్ బాజీ బాబా మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఐయుయంల్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా జిల్లాల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# గుండ్ల రాకేష్ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాదులో షటిల్ ఆడుతూ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. గురువారం రాకేష్ దశదిన కర్మ తల్లాడలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు దంపతులను ఆయన ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. అనంతరం రాకేష్ ను ఖననం చేసిన ప్రదేశాన్ని సందర్శించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గి దేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు జివిఆర్, నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పెరిక నాగేశ్వరరావు, గుండ్ల నాగయ్య, కోడూరు వీర కృష్ణ, రఘు తదితరులన్నారు.



# గుండ్ల రాకేష్ కి నివాళులర్పించిన.. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ పట్టణానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు చిన్న కుమారుడు గుండ్ల రాకేష్ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన విషయం విధితమే. గురువారం తల్లాడ లోని వారి స్వగృహం నందు రాకేష్ దశదిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, హాజరై రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, నాగులు మీరా, షేక్ జమాల్, కుప్పాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ..

**కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం హర్షనీయమని జిల్లా కాంగ్రెస్, బీసీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రేషన్ కార్డుల జారీ నిరంతరంగా జరిగే పక్రియ అని, అర్హులై ఉండి కార్డు రాని వారు ఆందోళన చెందవద్దని సమీపంలోని మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పదేళ్ల తర్వాత ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులలో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం వారి భవిష్యత్తు కు భరోసానివ్వడం ఎంతో అభినందనీయమన్నారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకు తీసుకుపోయి ప్రజలకు వివరించి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలతో పాటు సర్పంచ్లను మెజార్టీ స్థానాలలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుపోతున్నట్లు తెలిపారు.





# పాలేరు విద్యాభివృద్ధికి 470 కోట్లు

- **పేద పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం"**
- **రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పాలేరు నియోజకవర్గంలో విద్యారంగానికి కొత్త ఊపు తెచ్చేందుకు 470 కోట్ల రూపాయలను విద్యాభివృద్ధి కోసం కేటాయించామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. "పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు... వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**జూనియర్ కళాశాలకు శంకుస్థాపన**

కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. "ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థుల కోసం ప్రారంభిస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది" అని మంత్రి అన్నారు.

**76 మంది బాలికలకు సైకిళ్లు**

పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. "పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళ్లు అందిస్తాం" అని తెలిపారు.

**లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు**

ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. "పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

**విద్యా రంగానికి 470 కోట్ల రూపాయలు**

"గడచిన 18 నెలల్లో పాలేరు నియోజకవర్గానికి 470 కోట్ల రూపాయల నిధులు విద్యాభివృద్ధికి కేటాయించాం. ఐటీఐ, నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకం తెస్తాయి. చదువు అందరికీ చేరేలా ప్రభుత్వ కృషి కొనసాగుతుంది" అని మంత్రి వివరించారు.

**వ్యక్తిగతంగా సహాయం చేస్తానని హామీ**

"ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు.

**విమర్శలపై ఘాటు వ్యాఖ్యలు**

"పూర్వ ప్రభుత్వ పరిపాలన వల్లే ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది" అని మంత్రి వ్యాఖ్యానించారు.

# "నారాయణపురంలో కొత్త వెలుగు"

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





కల్లూరు మండలంలోని నారాయణపురం గ్రామం గురువారం తెల్లవారుజామున ఉత్సాహభరిత వాతావరణంలో మేల్కొంది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామంలో నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది.

ఉదయం 4.30 గంటల శుభముహూర్తం రాగానే వేదపండితుల మంత్రోచ్చారణలతో పవిత్ర పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యజ్ఞవేదిక ముందు వెలిగిన పవిత్ర జ్యోతి, కొత్త ఇంటి గోడలపై అలంకరించిన తోరణాలు గ్రామానికి పండుగ వాతావరణం తెచ్చాయి.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస రెడ్డి తన సతీమణి మాధురి, తల్లి స్వరాజ్యం, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి - శ్రీలక్ష్మి దంపతులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. గ్రామమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది. పెద్దలు, బంధువులు, స్నేహితులు, స్థానికులు హాజరై మంత్రి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గృహ గడప దాటిన క్షణంలో గ్రామమంతా హర్షధ్వానాలతో మార్మోగింది.

ఈ గృహప్రవేశం కేవలం ఒక శుభకార్యం మాత్రమే కాకుండా, నారాయణపురం ప్రజలకు గర్వకారణం, స్వగృహ గౌరవంగా నిలిచింది. గ్రామ సాక్షిగా బంధుత్వం, ఆప్యాయత, ఆనందం కలసిన ఆ క్షణాలు చిరస్మరణీయమయ్యాయి.

# పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

- **అనుమతి లేకుండా ఇండ్లమధ్య మసీదు ఏర్పాటు బాధాకరం**
- **విలేకరుల సమావేశంలో బాధితుడు మహబూబ్ అలీ ఆవేదన**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్ల గూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా, ఉర్దూ మదర్శా, కమ్యూనిటీహాల్ లాంటివి నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని గొల్ల గూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ ఆలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ... ఖమ్మం నగరం 14వ డివిజన్ (గొల్లగూడెం) లోని బొడ్రాయి సెంటర్ లో ఇళ్ల మధ్యలో మా ఇంటిని అనుకోని ఉన్న పాత మసీదును తొలగించి అనుమతులు లేకుండా మాకు ఇబ్బంది కలిగే విధంగా మా ఇంటి వైపు పెద్ద పెద్ద కిటికీలను, మెట్లను నిర్మించడం వలన ఇంట్లో స్త్రీలు బయటికి వచ్చి స్వేచ్ఛగా పనిచేసుకోవటానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ మజీద్ స్థలం చాలా తక్కువగా ఉన్నదని భావించి ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు ఈ మజీద్ కు అతి సమీపంలో కేవలం 150 అడుగుల దూరంలో కొత్త మసీదును నిర్మించుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలో చేస్తున్నారన్నారు. మళ్లీ పాత మసీదు స్థలంలో అనుమతులు లేకుండా మా ఇంటిని అనుకోని మాకు ఇబ్బంది కలిగే విధంగా మసీదు నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాత మసీదు ఉన్నప్పుడు మైకుల ద్వారా భారీ శబ్దాలతో ఆజా, శుక్రవారం భక్తి ప్రసంగాలు చేసేటప్పుడు మా ఇంట్లో పిల్లలు, వృద్ధులు, స్త్రీలు మేమంతా ప్రశాంతంగా ఉండలేక చాలా ఇబ్బందుల పాలై మానసికంగా, శారీరకంగా, గుండె జబ్బుల పాలై కష్టాలు పడుతున్నామని బాధను వ్యక్తం చేశారు. ఈ మసీదును మా ఇంటి ఆనుకొని కనీస దూరం పాటించకుండా నిర్మించవద్దని కమిటీ వారిని ప్రాధేయపడ్డ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఖమ్మం నగర మునిసిపల్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఈ విషయమై పిర్యాదు చేశామన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి మా బాధను అర్థం చేసుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

ఎం.ముత్తయ్య (ఏఎస్ఐ), డి.లచ్చు (ఏఎస్ఐ), డి.మోహనరావు(ఏ ఆర్ ఎస్ ఐ) , కె. సైదయ్య (హెడ్ కానిస్టేబుల్ ), సయ్యద్. మన్సూర్ (హెడ్ కానిస్టేబుల్ ) ఎన్.బాలకృష్ణ (ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ) కె. వెంకయ్య( హెడ్ కానిస్టేబుల్ ) కె. ఆనందరావు (హెడ్ కానిస్టేబుల్ ) ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ ఏ సి పి నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, సురేష్, నాగులమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ మిషన్‌కు గడువు పొడగించాలి

- నగర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం కొనసాగించాలి
- పార్లమెంట్‌లో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తికాకముందే కేంద్ర మిషన్ గడువు ముగిసిన నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు గడువును జూన్ 2026 వరకు పొడిగించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్రాన్ని కోరారు. నగర ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాలంటే మిషన్ కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.

ఈ మేరకు ఆమె అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు రాతపూర్వక సమాధానమిచ్చారు. ఆయన పేర్కొనగా, స్మార్ట్ సిటీ మిషన్ గడువు ఇప్పటికే మార్చి 31, 2025తో ముగిసిందని, ఇకపై పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. మిగిలిన పనులను ప్రతి నగరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన సంస్థలు (ఎస్పివి లు) ద్వారానే పూర్తిచేయాలని తెలిపారు.

ప్రస్తుతం వరంగల్ నగరంలో మొత్తం రూ.1,800 కోట్ల ప్రాజెక్టుల్లో రూ.1,386 కోట్ల విలువైన 119 పనులు పూర్తయ్యాయి. ఇంకా రూ.415 కోట్లతో 40 పనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా, కరీంనగర్‌లో రూ.1,094 కోట్లలో రూ.979 కోట్ల విలువైన 49 పనులు పూర్తయ్యాయి. రూ.115 కోట్లతో మరో 12 పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో మాట్లాడుతూ స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా పట్టణ అభివృద్ధి వేగంగా సాగుతోందని పేర్కొన్నారు. మిషన్ గడువు ముగిసినప్పటికీ నగరాల్లో మిగిలిన పనులకు కేంద్రం పూర్తి స్థాయిలో సహకరించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రజల ప్రయోజ



నాల దృష్ట్యా పట్టణాల్లో మౌలిక సదుపాయాల పెంపుదలకు కేంద్రం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



# చేబ్రోలు వీరకుమారి నివాళులు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ప్రజా పక్షం ఖమ్మం టౌన్ రిపోర్టర్ చేబ్రోలు ఇంద్రసేన భార్య చేబ్రోలు వీరకుమారి దశ దినఖర్మ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లిఖర్జున్ రావు శివరామ కృష్ణ సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు కార్యదర్శి మడిపల్లి లక్ష్మణ్ ఇటికల రామ కృష్ణ మండల నాయకులు పదిమల వెంకటనరసయ్య తాళ్లపల్లి అజయ్ తదితరులు ఉన్నారు

# అమెరికా, ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకూడదు

- వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్న థరూర్
- భారత వాణిజ్యానికి అమెరికా అతిపెద్ద మార్కెట్ అని వెల్లడి
- వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసమే టారిఫ్ హెచ్చరిక కావొచ్చు
- భారత ప్రభుత్వానికి శశిథరూర్ సూచన



భారత ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గకుండా జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. భారత దిగుమతులపై 25 శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా టారిఫ్ అంశంపై శశిథరూర్ స్పందించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతున్న తరుణంలో అమెరికా నుంచి ఇలాంటి ప్రకటన సరికాదని ఆయన అన్నారు. భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్ అని, మన ఎగుమతులే 87 90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయని వెల్లడిరచారు. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చని ఆయన అన్నారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం చేస్తుందని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించవచ్చని తెలిపారు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థంలేనివిగా ఉన్నాయని ఆయన అన్నారు. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉందని వ్యాఖ్యానించారు. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేమని ఆయన అన్నారు. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలని శశిథరూర్ అన్నారు. ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది చర్చలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. అమెరికా ఒత్తిడికి మాత్రం తలొగ్గకూడదని వ్యాఖ్యానించారు.ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది చర్చలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. అమెరికా ఒత్తిడికి మాత్రం తలొగ్గకూడదని వ్యాఖ్యానించారు.




# నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మధిర నియోజకవర్గంలో మధిర ముద్దుబిడ్డ ప్రజల మనిషి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గురువారం మన నేరడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడమైనది. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నేరడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గ్రహాలకు ముగ్గులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని మండల సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప షేక్ సుభాని గ్రామ కాంగ్రెస్ నాయకులు జి ముత్తయ్య గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్ జి నాగభూషణం పులిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు

- ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన
- భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయన్న ట్రంప్
- దిమిత్రీ ఇంకా అధ్యక్షుడ్నని అనుకుంటున్నారని ఆగ్రహం



భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చిచెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడిరచారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులు..

- కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది
- రాజ్యసభకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం




ఈ ఏడాది ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడిరచింది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని తెలిపింది. బుధవారం రాజ్యసభ కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖల మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘేల్ పేర్కొన్నారు. అయితే ఈ ఇన్‌ఫెక్షన్‌లు పక్షి జాతికి చెందని పులి, సింహం, చిరుత, దేశవాలీ పిల్లుల్లో కూడా కనిపించాయని మంత్రి తెలిపారు. అంటే మానవుల్లో కూడా బర్డ్ ఫ్లూ రిస్క్ పెరిగే ప్రమాదం ఉందనడానికి ఇది సంకేతమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 24 నాటికి భారత్‌లో మొత్తం 41 బర్డ్ ఫ్లూ కేసులు వెలుగుచూశాయని, గడిచిన ఐదేళ్లలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఈ సంఖ్య తక్కువేనని తెలియజేశారు. 2024లో జూలై 24 నాటికి 49 కేసులు నమోదయ్యాయని, 2021లో అత్యధికంగా 118 కేసులు నమోదయ్యాయని వెల్లడిరచారు. అతి తక్కువగా 2023లో 15 కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని మంత్రి తన రిటన్ రిప్లేలో పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.

# భారత్ లో పర్యటించనున్న ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు



ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆగస్టు 4 నుంచి భారత్‌లో పర్యటించనున్నారు. ఆగస్టు 4 నుంచి 8 వరకు పర్యటన కొనసాగనుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్‌కు వస్తున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడిరచింది. ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మార్కోస్‌తోపాటు ఆయన సతీమణి మడామే లూయిస్ ఆరనేటా మార్కోస్ కూడా భారత్‌కు రానున్నారు. వారితోపాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి బృందం కూడా వారితోపాటు భారత్‌కు రానుంది. ఆగస్టు 8న బెంగళూరులో పర్యటించి ఫిలిప్పైన్స్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. కాగా మార్కోస్ ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు అయిన తర్వాత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా మార్కోస్ ఆగస్టు 5న ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యి పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో కూడా మార్కోస్ భేటీ కానున్నారు. కాగా భారత్, ఫిలిప్పైన్స్ మధ్య 1949 నవంబర్ నుంచి దౌత్య సంబంధాలు మొదలయ్యాయి. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర సహకార, వ్యవసాయ, ఆరోగ్య, ఫార్మా, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పర సంబంధాలు బలపడుతూ వస్తున్నాయి.



# గుజరాత్‌ను వణికించిన భూకంపం..

**అహ్మదాబాద్ :** గుజరాత్‌లోని కచ్ జిల్లాలో గురువారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.3గా నమోదైనట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మాలజికల్ రీసెర్చ్ ప్రకటించింది. భూకంపం ఉదయం 9.52 గంటలకు సంభవించిందని పేర్కొంది. కచ్ జిల్లాలోని బేలాకు నైరుతి దిశలో 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు ఐఎస్ఆర్ తెలిపింది. ఈ స్వల్ప భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి వెల్లడిరచారు. కచ్ జిల్లా భూకంపానికి వెరీ హై రిస్క్ జోన్ అని పేర్కొన్నారు. తక్కువ ప్రకంపనలతో ఇక్కడ తరుచుగా భూంకపాలు సంభవిస్తాయన్నారు. 2001లో సంభవించిన భూకంపం వల్ల కచ్‌లో 13,800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 1.67 లక్షల మంది గాయపడ్డారు.

# బీజేపీతో బంధం తెంచుకున్న పన్నీర్ సెల్వం..!

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని అన్నాడీఎంకే క్యాడర్ హక్కుల పునరుద్ధరణ కమిటీ గురువారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పన్నీర్‌సెల్వం, ఇతర ప్యానెల్ సభ్యులతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ నేత, కమిటీ సలహాదారు పన్రుతి ఎస్ రామచంద్రన్ ఈ ప్రకటన చేశారు. ''ఇకపై కమిటీ ఎన్డీఏలో భాగం కాదు'' అని రామచంద్రన్ విలేకరులతో అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి, కమిటీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పన్నీర్‌సెల్వం త్వరలో తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితిని బట్టి, భవిష్యత్తులో రాజకీయ పొత్తులపై తాము నిర్ణయం తీసుకుంటుందని రామచంద్రన్ అన్నారు. గురువారం పన్నీర్ సెల్వం నాయకత్వంలో వాలంటీర్ల హక్కుల పునరుద్ధరణ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పరిస్థితి, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని తాము నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో సంబంధాలను తెంచుకుం





టున్నాం. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నుండి వైదొలగడానికి గల కారణం దేశం మొత్తానికి తెలుస్తుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే.. పన్నీర్ సెల్వం తమిళనాడు అంతటా పర్యటించి ప్రజలను, స్వచ్ఛంద సేవకులను కలుస్తారు. ప్రస్తుతం మేం ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోవడం లేదు. ఇకపై ఎప్పటికీ బిజెపి కూటమిలో భాగం కాము. భవిష్యత్తులో పరిస్థితిని బట్టి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలో నిర్ణయిస్తాం రామచంద్రన్ స్పష్టం చేశారు.


ఇటీవలే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం, ఓపీఎస్ బృందంతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌తో పొత్తు పెట్టుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే అన్నాడీఎంకే ఎవరిదిఅనే దానిపై ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య విభేదాలు ఉన్నాయి. అందులో ప్రస్తుత అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామికి మద్దతుగా ఆదేశాలు జారీ చేసిన తర్వాత అన్నాడీఎంకేను మళ్ళీ కైవసం చేసుకునే లక్ష్యంతో ఓపీఎస్ బృందం ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా మద్దతుదారులు, స్వచ్ఛంద సేవకులను సేకరిస్తోంది. దీని కారణంగానే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌లో చేరిన అన్నాడీఎంకేతో కలిసి పనిచేయలేక ఓపీఎస్ బృందం అధికారికంగా పార్టీని విడిచిపెట్టింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఫార్చ్యూన్ 2025 గ్లోబల్ 500 జాబితాలో రిలయన్స్..!

ఫార్చ్యూన్ 2025 గ్లోబల్ 500 జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ భారతీయ కార్పొరేట్లలో నంబర్ వన్ ర్యాంక్‌ను నిలుపుకుంది. ఫార్చ్యూన్ ర్యాంకింగ్స్ ప్రకారం.. రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజా జాబితాలో 88వ స్థానంలో ఉంది. ముఖేష్ అంబానీ యాజమాన్యంలోని కంపెనీ గత నాలుగు సంవత్సరాలలో 67 స్థానాలు ఎగబాకింది. ఇది 2021లో 155వ స్థానంలో ఉండేది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 22 సంవత్సరాలుగా ఫార్చ్యూన్ గ్లోబల్ జాబితాలో కొనసాగుతూ వస్తున్నది. ఈ సంవత్సరం భారతదేశం నుంచి తొమ్మిది కంపెనీలు ఫార్చ్యూన్ జాబితాలో చేరాయి. ఇందులో ఐదు ప్రభుత్వ రంగానికి చెందినవి, నాలుగు ప్రైవేట్ రంగానికి చెందిన సంస్థలు ఉన్నాయి. ఫార్చ్యూన్ గ్లోబల్ 500 జాబితా మార్చి 31, 2025న, అంతకు ముందు ముగిసే ఆర్థిక సంవత్సరాలలకు మొత్తం ఆదాయం ఆధారంగా కంపెనీలను ర్యాంక్ చేస్తుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.1,071,174 కోట్ల రికార్డు స్థాయిలో ఏకీకృత స్థూల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 7.1 శాతం ఎక్కువ. ఇది గత సంవత్సరంతో కంటే 2.9 శాతం పెరిగి రూ.183,422 కోట్ల ఎబిట్డాను సాధించింది. ఇందులో ఆయిల్‌టుకెమికల్, ఆయిల్ అండ్ గ్యాస్, రిటైల్, డిజిటల్ సేవల వ్యాపారాలు వృద్ధిని నమోదు చేశాయి.




# ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలు.. టీసీఎస్ లేఆఫ్స్ వేళ ఇన్ఫీ కీలక ప్రకటన

టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడిరచింది. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాదికల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడిరచింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు. 'ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు, డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది' అని సీఈఓ వెల్లడిరచారు.

# జియో రూ 52000 కోట్ల ఐపీఓ వచ్చే ఏడాదిలో ఇష్యూకు..

ముకేశ్ అంబానీకి చెందిన టెలికాం సంస్థ రిలయన్స్ జియో సహా అన్ని డిజిటల్ సేవల విభాగమైన జియో ఇన్ఫోకామ్.. దలాల్‌స్ట్రీట్ చరిత్రలో అతిపెద్ద పబ్లిక్ ఆఫరింగ్‌కు సిద్ధమవుతోంది. 5 శాతం వాటా విక్రయం ద్వారా 600 కోట్ల డాలర్ల (సుమారు రూ.52,200 కోట్లు) వరకు సమీకరించాలని జియో ఇన్ఫోకామ్ భావిస్తున్నట్లు బ్లూంబర్గ్ కథనం వెల్లడిరచింది. ప్రస్తుతం మార్కెట్ చరిత్రలో అతిపెద్దదైన రూ.28,000 కోట్ల హ్యుండయ్ ఐపీఓతో పోలిస్తే జియో దాదాపు రెండిరతల అధిక నిధులు సమీకరించనుందన్నమాట. ఐపీఓకు అనుమతి కోసం సెబీతో రిలయన్స్ ఇప్పటికే అనధికారిక చర్చలు కూడా ప్రారంభించినట్లు ఆ నివేదికలో తెలిపారు. సంస్థ వచ్చే ఏడాదిలో పబ్లిక్ ఇష్యూకు రావచ్చని సమాచారం. ఈ ఆగస్టులో ఆర్ఐఎల్ నిర్వహించబోయే వాటాదారుల వార్షిక సమావేశంలో జియోతోపాటు రిలయన్స్ రిటైల్ ఐపీఓలపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. జియో ఇన్ఫోకామ్‌లో 2020లో పెట్టుబడులు పెట్టిన మెటా ప్లాట్‌ఫామ్స్, గూగుల్ వంటి అమెరికన్ టెక్ దిగ్గజాలు, ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్లు ప్రతిపాదిత ఐపీఓ ద్వారా తమ వాటాలను కొంత మేర ఉపసం




హరించుకునే అవకాశాలున్నాయి. మెటా, గూగుల్ పెట్టుబడులు పెట్టిన సమయంలో జియో మార్కెట్ విలువను 5,800 కోట్ల డాలర్ల స్థాయిలో లెక్కగట్టగా.. ప్రస్తుతం 10,000 కోట్ల డాలర్లు (రూ.8.7 లక్షల కోట్లు) దాటింది.

జియో ఫైనాన్షియల్‌కు రూ.15,825 కోట్లు : రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి వేరు చేసి ప్రత్యేక సంస్థగా ఏర్పాటు చేసిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌ను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు ముకేశ్ అంబానీ, ఆయన కుటుంబం, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు కలిసి రూ.15,825 కోట్ల మూలధన నిధులు సమకూర్చాలని బుధవారం జరిగిన కంపెనీ బోర్డు సమావేశం లో నిర్ణయించారు. ప్రస్తుతం జేఎఫఎసఎల్‌లో వీరందరికీ కలిపి 47.12 శాతం వాటా ఉండగా.. నిధులు సమకూర్చిన అనంతరం వాటా 54.19 శాతానికి పెరగనుంది.

# భారత్‌పై అక్కసు.. 25శాతం టారీఫ్, పెనాల్టీ విధించిన ట్రంప్..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. రష్యాతో వాణిజ్యం చేస్తున్న దేశాలపై ఆంక్షలు, జరిమానా భారం తప్పదని హెచ్చరించిన ట్రంప్.. భారత్‌పై 25శాతం టారిఫ్ ప్రకటించారు. తాము వారించినా వినకుండా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇండియాపై టారీఫ్‌తో పాటు అదనపు పెనాల్టీ కూడా విధించారు. భారత్ మా మిత్రదేశం అంటూనే కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని బుధవారం అమెరికా ప్రెసిడెంట్ తన సోషల్ మీడియా ఖాతా ట్రుత్ సోషల్ వేదికగా వెల్లడిరచారు. ఆగస్టు 1వ తేదీ నుంచి భారత్ దిగుమతి చేసుకొనే వస్తువులపై కొత్త టారీఫ్, పెనాల్టీ నిబంధనలు వర్తిస్తాయని ట్రంప్ వెల్లడిరచారు. 'భారత్ మాకు మిత్ర దేశమే. ఈ విషయాన్ని మేము మరువం. కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వ్యాపారం తక్కువ మోతాదులోనే కొనసాగింది. ఎందుకంటే ప్రపంచ దేశాలతో పోల్చితే ఇండియాలో టారీఫ్‌లు ఎక్కువ. భారత్ అనుసరించే వ్యాపార, వాణిజ్య నిబంధనలు కఠినంగా ఉంటాయి. నగదు రహిత వాణిజ్యానికి ఇవి పెద్ద అడ్డంకిగా మారాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాదు భారత్, రష్యా మధ్య రక్షణ, ఇంధన పరమైన ఒప్పందాలపై ఆయన స్పందించారు.



మోడీ ప్రకటన తెల్లారే.. : 'రష్యా నుంచి భారత్ పెద్ద ఎత్తున తమ సైన్యానికి అవసరమైన ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ప్రస్తుతం ఆ దేశపు ఆయుధాలను భారీగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో చైనా, ఇండియాదే అగ్రస్థానం. అందుకే భారత్‌పై 25 శాతం టారీఫ్‌తో పాటు పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి' అని ట్రంప్ వెల్లడిరచారు. పాకిస్థాన్‌తో యుద్ధం విరమించాలని తమకు ఏ దేశాధినేత చెప్పలేదని ప్రధాని నరేంద్ర మోడీ లోక్ సభలో ప్రకటించిన మరునాడే ట్రంప్ టారీఫ్‌ల మోత మోగించడం గమనార్హం.

# రియల్ ఎస్టేట్ రంగానికి బ్యాంకుల రుణవితరణ రెట్టింపు : కోలియెర్స్

రియల్ ఎస్టేట్ రంగానికి బ్యాంకుల రుణ వితరణ గత నాలుగేళ్లలో రెట్టింపై 2025 మార్చి నాటికి రూ.35.4 లక్షల కోట్లకు చేరింది. రియల్టీ కన్సల్టెంట్ కోలియెర్స్ తాజా నివేదికలో ఈ విషయం తెలిపింది. రియల్టీ రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న టాప్ 50 లిస్టెడ్ కంపెనీల లాభదాయకత, అవి ప్రదర్శిస్తున్న వేగం, మార్కెట్లో వాటి స్థాయి వంటి వి మదింపు చేసి ఈ నివేదిక రూపొందించినట్లు కోలియెర్స్ తెలిపింది. 2021 ఆర్థిక సంవత్సరంలో రియల్టీ రంగానికి స్థూల బ్యాంకు రుణాలు రూ.17.8 లక్షల కోట్లుండగా ఈ ఏడాది మార్చి నాటికి రూ.35.4 లక్షల కోట్లకు చేరినట్టు తెలియచేసింది. తీవ్ర ఆటుపోట్ల మధ్యన కూడా ఈ రంగం ఆర్థిక స్వస్థత ఎంతగానో మెరుగుపడిరదని, ఆర్థిక రంగంలోని ఇతర విభాగాల కన్నా మెరుగైన పనితీరు ప్రదర్శిస్తోందని పేర్కొంది. బ్యాంకులు అందిస్తున్న మొత్తం రుణాల్లో సుమా రు ఐదింట ఒక శాతం రియల్టీ రంగానికే అందుతున్నట్టు




తెలిపింది. ఇతర రంగాల్లోని కంపెనీలతో పోల్చితే పరపతి రేటింగ్ పెంచుకున్న కంపెనీల్లో రియల్టీ రంగానికి చెందినవే అధికంగా ఉన్నట్టు కోలియెర్స్ సీఈఓ బాదల్ యాజ్ఞిక్ అన్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో టాప్ 50 కంపెనీల్లో 62% కంపెనీల లాభదాయకత పెరిగిందని, 60 శాతం పైగా కంపెనీల రుణభార స్థాయిలు కూడా సౌకర్యవంతంగా ఉన్నాయని ఆయన చెప్పారు.

వృద్ధిపై ఆశావహ దృక్పథం : రాబోయే ఆరు నెలల కాలానికి దేశీయ ప్రాపర్టీ మార్కెట్ వృద్ధిపై రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఆర్థిక సంస్థలు ఆశావహ దృక్పథంతో ఉన్నట్టు నరెడ్కో, నైట్‌ఫ్రాంక్ అధ్యయనంలో తేలింది. మంగళవారం ఈ సంస్థలు 45వ ఎడిషన్ రియల్ ఎస్టేట్ సెంటిమెంట్ ఇండెక్స్‌ను విడుదల చేశాయి. నాలుగు త్రైమాసికాల పతన క్రమానికి స్వస్తి చెప్పిన ఈ సూచీ జనవరిమార్చి త్రైమాసికంతో పోల్చితే ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో 54 పాయింట్ల నుంచి 56 పాయింట్లకు పెరిగింది. రియల్టీ రంగంలో పెరిగిన ఆశావహ వైఖరికి ఇది దర్పణమని నరెడ్కో ప్రెసిడెంట్ హరిబాబు అన్నారు.

ఇండస్ట్రియల్, వేర్‌హౌసింగ్ జోరు : ఈ ఏడాది జూన్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో దేశంలో ఇండస్ట్రియల్, వేర్‌హౌసింగ్ విభాగాల లీజింగ్ 63% వృద్ధితో 2.71 కోట్ల చదరపు అడుగులకు పెరిగినట్టు సీబీఆర్ఈ తెలిపింది. ప్రధానంగా 25 శాతం వాటాతో ఇకామర్స్ కంపెనీలు డిమాండులో వృద్ధికి దోహద పడినట్టు తెలియచేసింది. ద్వితీయ శ్రేణి నగరాల్లో డిమాండ్ మరింతగా పెరిగినట్టు కంపెనీ సీఈఓ, చైర్మన్ అన్షుమన్ మాగజైన్ అన్నారు. నగరాలవారీగా చూసినట్టయితే 73 లక్షల చదరపు అడుగులతో ఢల్లీఎన్‌సీఆర్ అగ్రస్థానంలో నిలిచింది. 36 లక్షల చదరపు అడుగులతో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది.

# బహుళజాతి కంపెనీకి భారతీయుడు సారథ్యం..!

**పీ అండ్ జీ పగ్గాలు భారతీయుడి చేతికి**
**కొత్త సీఈఓగా శైలేష్ జెజురికర్**
**2026 జనవరి 1 నుంచి బాధ్యతలు**

మరో ప్రముఖ బహుళజాతి కంపెనీకి భారతీయుడు సారథ్యం వహించనున్నారు. అమెరికన్ ఎఫ్ఎంసీజీ దిగ్గజం ప్రాక్టర్ అండ్ గాంబుల్ (పీ అండ్ జీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శైలేష్ జెజురికర్ నియమితులయ్యారు. 58 ఏళ్ల జెజురికర్ వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. 1989లో ఈ కంపెనీలో అసిస్టెంట్ బ్రాండ్ మేనేజర్‌గా చేరిన శైలేష్.. అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. గత ఆరేళ్లుగా కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ లిఫ్ట్‌ల తయారీ సంస్థ ఓటిస్ ఎలివేటర్స్ కంపెనీ బోర్డు సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. నాయకత్వ మార్పులో భాగంగా పీ అండ్ జీ ప్రస్తుత సీఈఓ జాన్ మోల్లెర్ స్థానంలో శైలేష్ నియమితులయ్యారు. ఈ అక్టోబరులో జరగనున్న వాటాదారుల సమావేశంలో డైరెక్టర్ పదవికి పోటీ చేసేందుకు సైతం కంపెనీ బోర్డు జెజురికర్‌ను నామినేట్ చేసినట్లు పీ అండ్ జీ తెలిపింది.




శైలేష్ సోదరుడూ సీఈఓనే.. : మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఆటో, వ్యవసాయ యంత్రాల విభాగ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ జెజురికర్ చిన్న తమ్ముడే శైలేష్. కాగా, భారతీయ సంతతి నాయకులు కేవలం సాంకేతికతనే కాదు, అమెరికన్ వినియోగదారుల హృదయాలను, మనస్సులను కూడా దోచుకోగలరని పీ అండ్ జీ సీఈఓగా శైలేష్ నియామకం మరోసారి నిరూపించిందని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు.

**హెచ్‌పీఎస పూర్వ విద్యార్థి.. : నాదెళ్ల క్లాస్‌మేట్**

శైలేష్ జెజురికర్‌కు హైదరాబాద్‌తోనూ ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. అంతేకాదు, హెచ్‌పీఎస్‌లోనే చదువుకున్న మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల క్లాస్‌మేట్ కూడా. వీరిద్దరూ స్నేహితులని కూడా తెలిసింది. జెజురికర్, నాదెళ్లతోపాటు వరల్డ్ బ్యాంక్ ప్రస్తుత ప్రెసిడెంట్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ మాజీ సీఈఓ అజయ్ బంగా, అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్ కూడా హెచ్‌పీఎస పూర్వ విద్యార్థులే. జెజురికర్ విషయానికొస్తే, హెచ్‌పీఎసలో విద్యాభ్యాసం అనంతరం ముంబై యూనివర్సిటీ నుంచి బీఏ ఎకనామిక్స్, ఆ తర్వాత ఐఐఎం లక్నో నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

# ఆరు భారతీయ చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు

సుంకాలు, జరిమానాలతో భారత్‌పై విరుకుపడుతున్న డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం.. ఆరు భారతీయ ఆయిల్ కంపెనీలకు షాకిచ్చింది. ఇరాన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారన్న ఆరోపణలతో మన చమురు కంపెనీలపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ



శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. చమురుతో నిధులు సమకూర్చుకొని మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలకు ఇరాన్ ఆజ్యం పోస్తున్నదని అందులో పేర్కొంది. ఈ నేపథ్యంలో టెహ్రాన్ ఆదాయన వనరులను అడ్డుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడిరచింది. ఈ జాబితాలో కాంచన్ పాలిమర్స్, అల్‌కెమికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రామ్నిక్‌లాల్ ఎస్ గోసాలియా అండ్ కంపెనీ, జూపిటర్ డై కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ ఇండస్ట్రియల్ కెమికల్స్ లిమిటెడ్, పెర్సిస్టెంట్ పెట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఉన్నాయి. వీటితోపాటు టర్కీ, యూఏఈ, చైనా, ఇండోనేషియాలోని పలు సంస్థలపై కూడా అమెరికా ఆంక్షలు విధించింది. 2024, జనవరి నుంచి 2025 జనవరి మధ్య ఆయా సంస్థలు ఇరాన్ నుంచి మిథనాల్, టోలున్, పాలీథైలిన్ వంటి పదార్థాలను దిగుమతి చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భారత్‌కు చెందిన చమురు కంపెనీలు పదుల మిలియన్ల అమెరికన్ డాలర్ల విలువ చేసే దిగుమతి చేసుకున్నాయని యూఎస్ విదేశాంగ శాఖ వెల్లడిరచింది.

## రొయ్యల ఎగుమతీ సమస్యే..!

**ట్రంప్ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడుల్లోని రొయ్యల ఎగుమతులపైనా పడనుంది. మన దేశం నుంచి ఏటా 11 లక్షల టన్నుల రొయ్యలు ఎగుమతి అవుతుంటే అందులో ఎనిమిది లక్షల టన్నులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఎగుమతి అవుతున్నాయి.**



**రాష్ట్రం నుంచి ఎగుమతయ్యే రొయ్యల్లో 70 శాతం అమెరికాకే వెళ్తాయి. ట్రంప్ తాజా సుంకాలతో రైతులతో పాటు, ఇటు ఎగుమతిదారులూ తీవ్రంగా నష్టపోతారని జగదీష్ మెరైన్ ప్రొడక్ట్స్ అధినేత జగదీశ్ చెప్పారు. అమెరికాతో ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కుదిరే వరకు ఈ తిప్పలు తప్పవన్నారు.**

**సగం వాటా రొయ్యలదే : మన దేశం నంచి ఏటా 480 కోట్ల డాలర్ల విలువైన మత్స్య ఎగుమతులు జరుగుతుంటే అందులో సగానికిపైగా వాటా రొయ్యలదే. ఇపుడు ట్రంప్ సర్కార్ మన దేశానికి చెందిన మత్స్య ఎగుమతులపైనా 25 శాతం దిగుమతి సుంకం విధించింది. దీనికి తోడు రష్యా నుంచి చమురు, ఆయుధాలు దిగుమతి చేసుకుంటే జరిమానాలూ తప్పవని ట్రంప్ ప్రకటించారు. ఇదే సమయంలో అమెరికాకు అతి సమీపంలో ఉన్న ఈక్వెడార్ నుంచి అతి తక్కువ సుంకాలతో రొయ్యలతో సహా అనేక మత్స్య దిగుమతులను అనుమతించనుంది. దీంతో భారత రొయ్యలకు అతి పెద్ద మార్కెట్ అయిన అమెరికా మార్కె ట్ దాదాపు మూసుకు పోయినట్టేనని భావిస్తున్నారు. ఈ ప్రభావం వ్యాపారులు రొయ్యల రైతులకు చెల్లించే ధరలపైనా పడుతుందని మార్కెట్ వర్గాల అంచనా.**

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in